వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492


www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 17 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-



## శాంతి సంపూర్ణ సువార్త సంఘం

యేసు (Jesus) (క్రీ.పూ 0 నుండి క్రీ .శ. 26–36 వరకు) అనగా రక్షకుడు అని అర్థం[1]. నజరేయుడైన యేసుగా కూడా పిలవబడే ఈయన పేరిట అంతియొకయలో యేసుక్రీస్తు వారి శిష్యులకు క్రైస్తవులు అనే పేరు పెట్టారు. ఈయన యేసు క్రీస్తుగా కూడా వ్యవహరించబడతాడు.క్రీస్తు అన్న పదము గ్రీకు భాషలో క్రీస్తోస్ ("అభిషిక్తుడు")నుండి పుట్టింది. ఇది "మెసయ్యా"కు సమానం. క్రీస్తు అను పేరు నాలుగు సువార్తలలో 56 పర్యాయములు క్రొత్త నిబంధన పుస్తకములలో 256 సార్లు ప్రస్తావించబడినది బైబిల్నకు కేంద్రము యేసు క్రీస్తు ప్రభువే ఆయన ఆదికాండము ఒకటవ అధ్యాయం ఒకటవ వచనం నుంచి అనగా సృష్టికి ముందు నుంచి ఉన్నవాడు అని అని బైబిల్ తెలియజేస్తుంది యోహాను 1:1 ఆదికాండము 1:1 ఏసుక్రీస్తు ఈ లోకానికి అవతారమూర్తిగా మానవుల పాపము నిమిత్తము రాబోతున్నాడని అనేకమైన ప్రవక్తలు తెలియజేశారు. ఆయన బెత్లెహేములో జన్మించి పోతున్నాడని మనుషులపాపాలు హరించగల కుమారుడు అని అదేవిధంగా యేసుక్రీస్తు కూడా నేను అబ్రహాము పుట్టకమునుపే ఉండాలని అని చెప్పారు యేసుక్రీస్తుకు ఉన్న నామధేయములు వాక్యము దేవుని కుమారుడు యెహోవా యేసుక్రీస్తు గురించి పాతనిబంధన గ్రంథంలో లేదా యూదు తోరాహ్లో వస్తాడని చెప్పిన మెసయ్య లేదా క్రీస్తు ఈయనే, ఈయన సిలువవేయబడిన తరువాత సమాధి నుండి లేచి వచ్చాడనే చరిత్ర పై కేంద్రీకృతమై ఉంది. క్రైస్తవులు యేసుని, తమ పాప ప్రక్షాళన కొరకు, దేవునితో సమాధానపరుచుటకు పంపబడిన దేవుని కుమారుడిగా విశ్వసిస్తారు. త్రిత్వ సిద్ధాంతాన్ని నమ్మేక్రైస్తవులు యేసుని దేవునిగా విశ్వసిస్తారు. యేసు దైవత్వము సంబంధించిన

విద్యను క్రిస్టోలోజి అని పిలుస్తారు. చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొలమానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించక ముందు కాలాన్ని, యేసు జీవిత కాలం: యేసు జీవిత చరిత్ర నాలుగు సువార్తల్లో ఉందిగాని, యేసు క్రీస్తు పుట్టిన తేదీలేదు. పశ్చిమ దేశములలోని క్రైస్తవులు అంతా క్రీస్తు జన్మదిన పండుగగా క్రిస్టమస్ను డిసెంబరు 25 వ తేదీన ఆనవాయితీగా జరుపుకొంటున్నారు. రోమా క్రైస్తవులు సుమారు సా.శ.330 నుండి అలా జరుపుకొంటున్నారు.



## 'బాప్తీస్మము'

యేసు యోహాను ద్వారా బాప్తీస్మము పొందడం యేసు యొక్క పరిచర్య ప్రారంభం. యోర్దాను నదిలో ప్రజలకు బాప్తీస్మమిస్తూ దేవుని రాజ్య సువార్తను ప్రకటిస్తున్న యోహాను యొద్దకు యేసు బాప్తీస్మము పొందడానికి వచ్చాడు. "తన యొద్దకు బాప్తీస్మము పొందడానికి వచ్చిన యేసును చూసిన యోహాను తనకు యేసునే బాప్తీస్మమిమ్మని అడిగితే , యేసు ఇప్పటికి నీతి నెరవేరునట్లుగా తనకు యోహానునే బాప్తీస్మమిమ్మని" అడిగాడు. యేసు బాప్తీస్మము పొంది నీటి నుండి లేచినప్పుడు, ఆకాశము తెరుచుకొని,దేవుని ఆత్మ పావురము వలే దిగివచ్చింది. "ఇతడు నా ప్రియ కుమారుడు. ఇతని యందు నేనానందించు చున్నాను" అని పరలోకము నుండి ఒక స్వరము వినబడిందని మత్తయి సువార్తలో కనిపిస్తుంది.

**RAMAKRISHNA[MARK]**
**PASTER**

## శ్రీ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
Retrd.JUDGE
ప్రజా స్వేచ్ఛ తెలుగు పత్రిక ఎడిటర్

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 17 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-

- పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం
- రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా ముందుకు
- మౌలిక వసతులు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది
- నీట్, నెట్ పేపర్ లీకేజీపై కొనసాగుతున్న దర్యాప్తు
- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

# దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి



ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆకాంక్షించారు..పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాల నాలుగోరోజు ఆమె పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు.. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆమె తన ప్రసంగంలో వివరించారు. మొదటగా ఆమె కొత్తగా గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి లోక్‌సభకు ఎన్నికయ్యా రన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతి సభ్యుడు నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా ఎంపీలు పనిచేయాలన్నారు. ప్రజల సుస్థిరతకు పట్టాం కట్టారని.. విశ్వమంతా దేశంలో జరిగిన ఎన్నికలను పరిశీలించిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను

-మిగతా 2 లో





## రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి

జడ్పీ సమావేశంలో హరీష్ రావు డిమాండ్

సిద్దిపేట,
రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. రైతుభరోసా విధివిధానాలు ఏమిటని అడిగారు. రైతుబంధు పంట అయ్యాక ఇస్తారా?.. పంట ముందు ఇస్తారా? అంటూ హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి ఎమ్మెల్యేలు హరీష్ రావు, కొత్త ప్రభాకర్

-మిగతా 2 లో




## నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

-బీహార్‌లో ఇద్దరిని అరెస్ట్ సిబిఐ

న్యూఢిల్లీ ,నీట్-యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ కేసు దర్యాప్తును సీబీఐ వేగవంతం చేసింది. దీనికి సంబంధించి అరెస్టులు మొదలుపెట్టింది. ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న మనీశ్ ప్రకాశ్, అశుతోష్‌ను బిహార్‌లోని పట్నాలో అదుపులోకి తీసుకొంది. ఈ కేసులో లీకైన పేపర్‌ను పొందిన విద్యార్థులను మనీశ్ తన కారులోనే తరలించినట్లు గుర్తించారు. వీరిలో రెండు డజన్ల మందికి అతడే ఒక రూమ్

-మిగతా 2 లో

## పిసిసి చీఫ్ కోసం
# కాంగ్రెస్ కసరత్తు

- ఎవరిని నియమించినా కలిసి పనిచేస్తానని వెల్లడి
- రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చానన్న తృప్తి
- తన పదవీకాలం ముగిసిందన్న సిఎం రేవంత్ రెడ్డి
- సోనియాతో మధుయాష్కీ,మహేశ్ కుమార్ గౌడ్‌ల భేటీ
- పిసిసి కోసం పోటీ పడుతున్న పలువురు సినయర్ నేత



ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..అసెంబ్లీ

-మిగతా 2 లో



## కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

- రూ.42 వేల కోట్లు ఖర్చుతోమిషన్ భగీరథ దోపిడీ
- గ్రామాలకు నేటికీ అందని మంచినీరు
- రూ.130 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- భద్రాద్రి జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టి

ప్రజా స్వేచ్ఛ- ఖమ్మం,

గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఆర్థిక విధ్వంసం చేశారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల న

-మిగతా 2 లో

## స్పీకర్‌తో విపక్ష నేత రాహుల్ భేటీ

- ఎమర్జెన్సీ ప్రస్తావనపై అభ్యంతరం
- స్పీకర్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ



ప్రజా స్వేచ్ఛ--న్యూఢిల్లీ,

లోక్‌సభ స్పీకర్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమర్జెన్సీ పై ఓం బిర్లా చదివిన తీర్మానం లోక్‌సభలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్‌సభ లో విపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం స్పీకర్ వద్ద ఈ

-మిగతా 2 లో

## మోడీతో కుమ్మక్కయిన సిఎం రేవంత్ రెడ్డి




- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు
- సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బొగ్గు గనుల వేలం

హైదరాబాద్,
సింగరేణిని ప్రైవేటీకరించేందుకే తెలంగాణ బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ

-మిగతా 2 లో

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

- అప్రమత్తం అయిన జిమెచ్ఎంసి సిబ్బంది
- రాగల రెండురోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు



హైదరాబాద్,
నగరంలోని పలు చోట్ల గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

-మిగతా 2 లో

# దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

(మొదటి తరువాయి)

నెరవేర్చే దిశగా ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధిలో తమ ప్రభుత్వం పరుగులు పెడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక వసతలు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రైతలు?, మహిళలు, యువత సాధికరత దిశగా ప్రభుత్వం పయనిస్తోందన్నారు. సిఎఎ ప్రకారం శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలతో దేశంలో ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని చెప్పారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, వ్యాపార కార్యకలాపాలు సులభతరమయ్యాయన్నారు. దేశ ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సుస్థిరత, నిజాయతీని నమ్మారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని.. ప్రజాక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని.. రైతుల సంక్షేమం కోసం అతి పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో అడవుల విస్తరణ ఉంటుందన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో దేశ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నామని, చిన్నరైతులకు పీఎం సమ్మాన్ నిధి ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని, పెట్టుబడులు, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు విశ్వసించారని.. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని రాష్ట్రపతి తెలిపారు. ప్రపంచవ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులు అందిస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో భారత్ అగ్రగామిగా ఉందని తెలిపారు. తమ దేశం వేగంగా పురోగతి సాధిస్తోందన్నారు. దేశంలో పేపర్ లీకేజీ ఘటనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. నీట్, నెట్ పేపర్ లీకేజీపై ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ.. దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోదంన్నారు. నిందితులపై చర్యలు తప్పవన్నారు. పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం ప్రభుత్వ జవాబుదారీతనాన్ని తెలియజేస్తుందన్నారు. అలాగే దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత దేశంలో సంపూర్ణ మెజారిటీతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు మూడోసారి విశ్వాసం చూపించారని తెలిపారు. ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నెరవేర్చగలదని రాష్ట్రపతి తెలిపారు. 18వ లోక్‌సభ అమృత కాలం ప్రారంభ సంవత్సరాల్లో ఏర్పడిందన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ బడ్జెట్ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తెలియజేయడంతో పాటు అనేక కీలక నిర్ణయాలు బడ్జెట్‌లో ఉండే అవకాశాలున్నాయనే సంకేతాలను రాష్ట్రపతి తన ప్రసంగం ద్వారా ఇచ్చారు. దాదాపు 64 కోట్ల మంది ఓటర్లు తమ కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించారన్నారు. ఈసారి మహిళలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కశ్మీర్ లోయలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికార సభ్యులు బల్లలు చరిచారు.

# పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

(మొదటి తరువాయి)

ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్నికపై అధిష్టానం కసరత్తు పూర్తి చేసిందని తెలుస్తోంది. ముఖ్య నాయకులను అందుబాటులో ఉండాలని ఏఐసీసీ ఆదేశించింది. రాత్రి 8 గంటలకు ముఖ్య నాయకులతో సీఎం రేవంత్.. ఇంఛార్జి దీపా దాస్ మూన్షి సమావేశం అవుతారు. ఆ తర్వాత ప్రకటన ఉంటుంది. ఇప్పటికే ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. పార్లమెంట్ హాల్‌లో సోనియాగాంధీని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ కలిసి చర్చించారు. తమ పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ పార్టీని గెలిపించారు. ఆయనకు సీఎం పదవి వచ్చింది. ఇక పార్టీ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి వేరే వారికి ఇస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ అది ప్రచారంగానే ఉంది. లోక్ సభ ఎన్నికలు అయిపోయాయి. ఈ నెల 27వ తేదీతో అంటే గురువారంతోనే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడై 3 సంవత్సరాలు పూర్తి అవుతోంది. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పీసీసీ చీఫ్ పదవికాలం 3 సంవత్సరాలు. ఆ తర్వాత కొత్త వారిని నియమించాల్సి ఉంటుంది. లేదా పొడిగించవచ్చు. అయితే, సీఎంగా, పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పోస్టును మరొక నేతకు కేటాయించాలని అధిష్టానాన్ని కోరారు. నిజానికి అసెంబ్లీ ఎన్నికలు పూర్తవ్వగానే తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త బాస్ వస్తారని అంతా ఊహించారు. కానీ లోక్ సభ ఎన్నికలు వెంటనే ఉండటంతో రేవంత్ రెడ్డినే అధిష్టానం కొనసాగించేసింది. దీంతో ఇప్పుడు మార్పు అనివార్యం కాగా, రేవంత్ రెడ్డి కూడా సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని,

కొత్త పీసీసీ చీఫ్ నిర్ణయంపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ కోరారు. బీసీ లేదా ఎస్సీ సామాజికవర్గ నేతకు పీసీసీ దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పీసీసీ చీఫ్ ఆశావహుల్లో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ సామాజిక వర్గం నుంచి సీతక్క, బలరాం నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. రేవంత్ ఛాయిస్ గా మంత్రి సీతక్క పేరు తెర మీదకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గిరిజన మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగించటం ద్వారా సానుకూలత పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేస్తున్నారు. మరోవైపు పార్టీ జాతీయ స్థాయి పోస్టులుసైతం తెలంగాణ నేతలకు దక్కే అవకాశం ఉంది. సిడబ్ల్యూసీ, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ పోస్టులకోసం నేతలు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

# కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

(మొదటి తరువాయి)

―గేశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.130 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో భట్టి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ కోసం రూ.42 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అయినా ఇంటింటికి తాగు నీరు ఇవ్వలేదన్నారు. ప్రతి ఇంటికి పూర్తి స్థాయిలో నీళ్లు ఇచ్చామని చెప్పారని, రూ.125 కోట్లతో మళ్లీ పనులు ఎందుకు చేపడతామని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికీ చాలా గ్రామాలకు మంచి నీరు అందడం లేదన్నారు. గతంలో వెలుగులు నింపిన థర్మల్ ప్రాజెక్టులు మూతపడ్డాయని విమర్శించారు. థర్మల్ ప్రాజెక్టులు మొదలు పెడితే ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ప్రజలు కోరుతున్నట్లుగా పాల్వంచ, కొత్తగూడం మున్సిపాలిటీని కలుపుతామన్నారు. కొత్తగూడెంపి సింగరేణి స్థలాల్లో ఐటీ హబ్ ఏర్పాటు, ఐటీ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సీతారామా ప్రాజెక్టుకు 70 కోట్లు విడుదల చేయడంతో పనులు జరిగి ట్రయల్ రన్ సక్సెస్ అయిందన్నారు. రెండు గంటల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరేలా రోడ్లను నిర్మిస్తున్నామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్ల రోడ్డుగా నిర్మిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడి రాష్ట్రానికి పలు జాతీయ రహదారులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో రహదారులను జాతీయ రహదారులుగా మారుస్తామన్నారు. 5,6 నెలల్లో కొత్తగూడంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని అన్నారు. తమపై చేసే విమర్శలను పట్టించుకోబోమని, అభివృద్ధిపై నే దృష్టి పెడతామని మంత్రి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులకు దాదాపు 30 వేల కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధిలో అన్నికులాలకు, మతాలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తున్నామన్నారు. సీతరామా ప్రాజెక్టుతో ఖమ్మ, నల్గగొండకు గోదావరి సాగు నీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో 9వేల కోట్లను గత ప్రభుత్వం దోచుకుందని ఆరోపించారు. తమది రైతుల ప్రభుత్వం అని చెప్పారు. ప్రజలు కన్న కలలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీ వెళితే రాష్ట్రానికి జాతీయ రాహదారి వచ్చినట్టేనని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ప్రతిసారి రాష్ట్రానికి కొత్త రోడ్ శాంక్షన్ చేసి తీసుకొస్తారని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్‌తో గోదావరి జలాలను ఈ వానాకాలంలోనే సాగు కోసం అందిస్తామన్నారు. గత ప్రభుత్వం సీతారామా ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఇదిలావుంటే గత ప్రభుత్వంలో పద్మశ్రీ రామచంద్రయ్యను సన్మానించి అండగా ఉంటామని చెప్పారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ, పేదల ప్రభుత్వం వచ్చిన సందర్భంలో దురదృష్టవశాత్తూ అనారోగ్య రీత్యా పద్మశ్రీ అందరికీ దూరమయ్యారు..

గత ప్రభుత్వం పద్మశ్రీ రామచంద్రయ్యకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైందని వ్యాఖ్యానించారు. పద్మశ్రీ పట్ల గత ప్రభుత్వం మాటలకి పరిమితమైందే తప్ప చేతులతో ఆ కుటుంబాన్ని ఆదుకోలేకపోవటం బాధాకరం అని ఆయన పేర్కొన్నారు. పద్మశ్రీ రామచంద్రయ్యకు ఇంటి స్థలం, కోటి రూపాయల నగదు ప్రకటించిన గత ప్రభుత్వం ఆదుకోలేదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

# నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

(మొదటి తరువాయి)

కూడా బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఇక రెండో నిందితుడైన అశుతోష్ పేపర్ లీక్‌లో భాగస్వాములైన విద్యార్థులకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించాడు. ఇప్పటికే పేపర్ లీక్‌కు సంబంధించి సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. దీంతోపాటు బిహార్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు నమోదుచేసిన అభియోగాలను కూడా తమకు బదలాయించాలని నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే గుజరాత్‌లోని గోద్రా తాలుకా పోలీస్‌స్టేషన్‌లో మాల్‌ప్రాక్టీస్‌పై ఓ ఎఫ్ఐఆర్ నమోదైంది. సీబీఐ మొత్తం ఈ వ్యవహారంలో ఆరు కేసులను దర్యాప్తు చేస్తోంది. నీట్–యూజీ 2024 పరీక్షను దేశవ్యాప్తంగా మే 5వ తేదీన నిర్వహించింది. దీనికి 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పేపర్ బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో లీకైనట్లు ఇటీవల కాలంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మధ్యలోనే జూన్ 4న ఎన్‌టీఏ ఫలితాలు ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. దీంతో కేంద్రం కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.

# రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి

(మొదటి తరువాయి)

రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. నాలుగు నెలల మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు ఒక్క జత బట్టలు మాత్రమే ఇచ్చారు. రెండవ జత బట్టలు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లు సిద్దిపేట జిల్లకు వెంటనే ఇవ్వాలి. మన ఊరు మన బడి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వాలి. ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్ పోసిన కాంట్రాక్టర్‌లకు 7నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల ఆసరా పెన్షన్‌లు రాలేదు. సకాలంలో పెన్షన్ రాక వృద్దులు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం కాలువలలో మట్టి పడి నీటి విడుదలలో ఇబ్బంది ఉంది కనుక వాటిని శుద్ధి చేయాలి. ఆరు నెలల్లో గ్రామపంచాయితీలకు

రూపాయి రాలేదు. మహిళ ప్రాంగణం, వృద్దాశ్రమం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ వాడుకలోకి తీసుకురావాలి. సఖి సెంటర్ సిబ్బందికి 7నెలలుగా వేతనాలు రాలేదు' అని హరీష్ రావు పేర్కొన్నారు.

# స్పీకర్‌తో విపక్ష నేత రాహుల్ భేటీ

(మొదటి తరువాయి)

వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు.. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ జరగలేదని కాంగ్రెస్ పేర్కొంది. విపక్ష నేతగా గుర్తింపు పొందిన అనంతరం రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి నేతలతో కలిసి తొలిసారి స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు పనితీరు గురించి చాలా అంశాలు చర్చకు వచ్చాయి. స్పీకర్ 'ఎమర్జెన్సీ ప్రస్తావన తీసుకురావడాన్ని రాహుల్ లేవనెత్తారు. ఇది రాజకీయపరమైన అంశమని, దీనిని నివారించి ఉండొచ్చని చెప్పారని కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు.. ఆయన కూడా స్పీకర్‌కు ఈ వ్యవహారంపై ఓ లేఖ రాశారు. పార్లమెంట్ విశ్వసనీయతపై ప్రభావం చూపుతోన్న ఓ తీవ్రమైన అంశం నేపథ్యంలో ఈ లేఖ రాస్తున్నాను. 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీని మీరు ప్రస్తావించడం దిగ్భ్రాంతికరం. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ చూడనిది. పార్లమెంటరీ సంప్రదాయాలను అపహాస్యం చేయడంపై కాంగ్రెస్ తరఫున ఆందోళన వ్యక్తం చేస్తున్నాను అని కేసీ వేణుగోపాల్ తన లేఖలో పేర్కొన్నారు. 1975జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమ్మర్జ÷న్సీ విధించారు. పలువురు ప్రతిపక్ష నేతలను ప్రభుత్వం జైళ్లలో పెట్టింది. మీడియాపై ఆంక్షలు విధించింది. న్యాయ వ్యవస్థపైనా నియంత్రణలు అమలు చేసింది. ఎమ్మర్జ÷న్సీ విధించి 49 ఏళ్లు పూర్తయి 50వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఈ సభ బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని రక్షించడంతోపాటు దాని విలువలకు కట్టుబడి ఉందని హామీ ఇస్తున్నా' అని స్పీకర్ బుధవారం పేర్కొన్నారు. స్పీకర్ మాట్లాడుతున్న సమయంలో కాంగ్రెస్ సహా విపక్ష నేతలు నిరసన వ్యక్తం చేశారు.

# మోడీతో కుమ్మక్కయిన సిఎం రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

శ్రేణులతోపాటు బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంతో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై.. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అందుకే సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. అయితే కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై సింగరేణి గనులను అమ్మకానికి పెట్టిన విషయం.. ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోందన్నారు. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన సకల జనుల సమ్మె కారణంగా సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించిందని చెప్పారు.

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

(మొదటి తరువాయి)

కలిగింది. కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతినగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట, రామంతాపూర్, ఉప్పల్, దిల్‌షుక్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో రాగల వారంరోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఉపాధి హామీ కూలీలకు వేతనాలను వెంటనే చెల్లించాలి





**-జీవితం గడవటం చాలా కష్టంగా ఉంది**

**ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కూలీలకు వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం వ్యవసాయంమే జీవనాధారంగా జీవితాన్ని గడుపుతున్న గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు . ఈ నవీన కాలంలో వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా యంత్రాలు ఉపయోగించి పనులు చేస్తూన్నారు. ఒకప్పుడు వ్యవసాయ పనులైన దుక్కిదున్నటానికి, నారుమళ్లు సిద్ధం చేయడానికి, వరి ఛెండ్లలో మరియు మెట్టపంటలకు (చెల్కపంటలలో)కలుపు తీతకు, పంటల కోతలకు, పంటలను నూర్పిడి చేయడానికి, తదితర పనులకు పశువుల సహాయంతో నాగల్లు, చదును చేయడానికి గొర్రుల నాగల్లు,చేనుల్లో కలుపు మొక్కల నివారణకు దుమ్ము గుంటకలు తోలడానికి, తదితర పనులకు మనుషులను (కూలీలును) ఉపయోగించే వారు కానీ మారిన పరిస్థితుల్లో వ్యవసాయానికి యంత్రాల వాడంకం పేరిగీ మనుషుల వాడకాన్ని తగ్గించడంతో వ్యవసాయరంగం నుంచి కూలీలను నెట్టి వేయబడిన పరిస్థితుల్లో కూలీలకు జీవనానికి అవరోధం ఏర్పడింది. కూలీల జీవనానికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో 2005 లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టి ఎందరికో జీవనానికి ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు ఆర్థికంగా అభివృద్ధిలో రావడానికి ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుంది. కానీ గతంలో వారంవారం ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు వేతన చెల్లింపులు జరుగుతుండెవి. కానీ ప్రభుత్వం క్రమక్రమంగా వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం చేస్తుండటంతో కూలీల జీవనానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి . ఇలా ఆలస్యంగా వేతనాల చెల్లింపుల వలన కూలీలకు ఆర్థిక ఇక్కట్లు ఎక్కువై ఉపాధి హామీ పనులకు రావడానికి సుముఖత వ్యక్తం చేయడంలేదు. ప్రభుత్వం, అధికారులు వత్తిడి వలన ఉపాధి హామీలో కిందిస్థాయిలో పనులు చేస్తున్న ఉద్యోగులు కూలీలను పనులకు రావాలని బలవంతంగా తీసుకుని వచ్చి పనులు చెపిస్తున్న సందర్భాలున్నాయి. అలా వారిని కూలీ డబ్బులు ఇవ్వాలని నిలదీస్తుండటంతో ఏమీ చేయలేక మానసికంగా కృంగిపోతున్నారు. కూలీలకు సరైన సమయంలో వేతనాలు రాకపోవడంతో వారు ఇల్లు గడవడం చాలా కష్టంగా ఉంది అంటున్న ఉపాధి హామీ కూలీలు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి కూలీలకు రావాల్సిన వేతనాలను వారంవారం వెంటవెంటనే చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.



**కోస్న మల్లమ్మ ఉపాధి హామీ కూలీ**

కోస్న మల్లమ్మ తిమ్మాపూరం - ఉపాధి హామీ పని చేసిన వారంలో కూలీ చెల్లించాలి. గతంలో వారం వారం కూలీ డబ్బులు ఫోస్టు మాస్టర్ మా ఊరికి వచ్చి ఇచ్చేవారు. ఇప్పుడు మేము ఫోస్టు ఆఫీసుకు వెళ్ళిన కూడా మీ డబ్బులు పడలేదు అంటున్నారు. మా కుటుంబం గడవటానికి చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాము. గతంలో మాదిరిగానే ఏ వారం డబ్బులు ఆ వారమే వచ్చేలా చేయాలని కోరుతున్నాను.



**కుర్రాముల మంజుల ఉపాధి హామీ కూలీ**

కుర్రాముల మంజుల ఆత్మకూరు(ఎం) : ఉపాధి హామీ పనిలో భాగమైన గ్రామ నర్సరీలో వనసేవకురాలుగా పనిచేస్తున్న డబ్బులు రాక 2నెలలు అవుతుంది. కుటుంబం గడవటానికి చాలా ఇబ్బందికరంగా ఉంది.పనిచేసిన వారంలో డబ్బులు ఇవ్వాలి. రైతుల వద్ద పనికి వెళ్ళితే పని ముగియగానే డబ్బులు ఇస్తారు. కానీ ఈ ఉపాధి హామీ పనిలో కనీసం వారం తర్వత కూడా డబ్బులు పడటం లేదు. ప్రభుత్వం అధికారులు ఏ వారం కూలీ ఆ వారం వచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను అని అన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి

**-వేముల నాగరాజు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు**

**ప్రజా స్వేచ్ఛ-/భువనగిరి నియోజకవర్గం**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ,చేయాలన్నారు,ఒక పాఠశాలలో ఒక రేటుగా అంగట్లో సరుకులగా ఏ స్కూలుకు తోసిన ఫీజు ఆ స్కూలు తీసుకోవడం జరుగుతోంది అన్నారు. వెంటనే ప్రభుత్వం ఫీజు నియంత్రణ చేసి పేద మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులని ఆదుకోవాలని అన్నారు. మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్లో ద్వారా ఫీజు నిర్ణయాలు చేయాలన్నారు. పాఠశాల యజమాన్యం,వాళు ్ళఇష్టానుసారమైన ఫీజులు నిర్వహించడం తల్లిదండ్రులు కట్టడం కాకుండా పేరెంట్స్ మీటింగ్లో



వారు కట్టే స్తోమత తగిన ఫీజులు నిర్ణయంచేయాలన్నారు అదే విధంగా మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో వేలకు వేలు గా పుస్తకాల పేరుతో స్టేషనరీ వ్యాపారంనడిపిస్తున్నారన్నారు ప్రభుత్వ మాత్రం చోద్యం చూస్తోంది అని వారు విమర్శించారు మండల విద్యాధికారి వెంటనే అన్ని పాఠశాలలు తనిఖీ నిర్వహించి పుస్తకాల అమ్ముతున్న పాఠశాలను సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ ఏసోఫ్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం మరియు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల నుండి కల్వర్టు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , అడ్డ గూడూరు జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య , ఎంపీపీ దర్శనాల అంజయ్య , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## ఇటీవల మృతి చెందిన గొల్లెన నర్సమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన గౌట్ ఫౌండేషన్



**ప్రజా స్వేచ్ఛ-,ఆలేరు ఆర్సీ** గౌట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటి లక్ష్మణ్ ఇటీవల మరణించిన గొల్లెన నర్సమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న మిత్రులు సున్నం బట్టి రాజు, గొల్లెన నర్సింలు, గొల్లెన బిక్షపతి, వరిమడ్ల కనకయ్య,జూపల్లి రాములు, పాండవుల బిక్షపతి, కనకయ్య, గౌట్ ప్రశాంత్, గౌట్ కృష్ణ, కోయ బాలరాజు, గొల్లెన ప్రశాంత్ గౌటే,అరుణ్ గౌటే, భాస్కర్, దోమల ఆంజనేయులు, దార్ల నరేష్ గౌట్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**-సిపిఎం డిమాండ్**



**ప్రజా స్వేచ్ఛ-ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం నుండి తొర్రూర్ డబుల్ రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటుచేసిన డివైడర్ కు ఎలాంటి హెచ్చరికల బోర్డులు,స్పీడ్,బ్రేకర్స్,లేకపోవడంతోప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ నుండి తిరుమలగిరి వరకు నిర్మించిన డబల్ రోడ్డు నిర్మాణం లో భాగంగా వలిగొండ అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటు చేసిన డివైడర్ ముగింపులో ఎలాంటి హెచ్చరికల బోర్డు మరియు స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇటీవల ఒక టాటా ఏసీ బండి డివైడర్ పైకి ఎక్కిన పరిస్థితి ఉందన్నారు పాఠశాల ఉండటంతోవిద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వెళ్తుంటారని స్పీడ్ గా వచ్చే వాహనాల వల్ల ప్రమాదం ఉందని వెంటనే రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్,మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి డివైడర్ ముగింపులో హెచ్చరిక బోర్డును మరియు పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం,మండల నాయకులు రాధారపు మల్లేశం,కొండూరు సత్తయ్య,రంగారెడ్డి, సలిగంజి మురళీ కృష్ణ,నర్సింహ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ప్రజా స్వేచ్ఛ-,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో జేపీఆర్ లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనినీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ యజమానులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. కంపెనినీ ప్రారంభించిన తర్వాత కంపెనీలో ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించారు.



## విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగిస్తున్న వారిపై తేనెటీగలు దాడి





**ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలో గురువారం రోజు విద్యుత్ శాఖ వారు మంగళగడ్డ ప్రాంతంలో విద్యుత్ వైర్లకు తాకుతూ అడ్డున్న చెట్లను తొలగించే కార్యక్రమంలో తేనెటీగలు దాడి చేయడంతో ఇద్దరికీ గాయాలు. గాయపడిన వారిని 108 లో మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కరెంటు డిపార్ట్మెంట్లో పనిచేసే వ్యక్తి మధుకి, పొలం చూడటానికి వెళ్తున్న బుంగపట్ల శ్రీహరి మీద కూడా దాడి చేయండంతో తీవ్ర అస్వస్థతకు గురైనందున అతన్ని కూడా 108 వాహనంలో మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు

## బూరుగు మధుసూదన్ రెడ్డి తండ్రి దశదినకర్మకు హాజరైన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు మధుసూదన్ రెడ్డి తండ్రి బూరుగు పెంటల్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్రెడ్డి. వీరితోపాటు కల్లూరి రామచంద్రారెడ్డి, తుర్కపల్లి మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ షాగర్ల పరమేష్ యాదవ్, దత్తాయపల్లి ఎంపిటిసి గిద్దె కరుణాకర్, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్, మాజీ ఎంపిటిసిలు కొండం రఘు రాములు గౌడ్, బద్దు నాయక్, రాజయ్య యాదవ్, భాస్కర్ నాయక్, మాజీ సర్పంచులు బిచ్చు నాయక్ , రసాల ఐలేష్ యాదవ్, గుండా ప్రభాకర్, జిట్టా రాజు యాదవ్ ,గిద్దె సుధాకర్, ఎద్దు నర్సింలు, బచ్చల కిషన్ రావు, గుండా సత్తయ్య, రాజేష్ నాయక్, కల్లూరి ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాటిమట్లలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , అడ్డ గూడూరు జడ్పీటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య , అడ్డగూడూర్ ఎంపీపీ దర్శనాల అంజయ్య , మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్ రెడ్డి , మోత్కూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నిబోయిన రమేష్ , అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## డైమండ్ గ్రీన్ సిటీ ప్రైవేట్ లిమిటెడ్, మెగా మీట్ క్రికెట్ టోర్నమెంట్ సంస్థ ద్వారా కికెట్ కబడ్డీ కోకో వంటి కార్యక్రమంలో జరిపినారు



ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్
పేద పిల్లలకు విద్యార్థి విద్యార్థులకు సహాయార్థం డైమండ్ గ్రీన్ సిటీ ప్రైవేట్ లిమిటెడ్, మెగా మీట్ క్రికెట్ టోర్నమెంట్ సంస్థ ద్వారా బాబు రామ్ నాయక్ గారు క్రికెట్ కబడ్డీ కోకో వంటి కార్యక్రమంలో జరిపినారు వీటి ద్వారా వచ్చినటువంటి వారు సంస్థనుండి తమవంతుగా బాబురాం నాయక్ కేతావత్ నరేష్ నాయక్ అతిథులు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ తరిగొప్పుల మహేందర్ గారు లైన్స్ క్లబ్ హ్యూమన్ రైట్స్ డాక్టర్ బాబు మీడియం నాగోల్ విశాల్ సృష్టి ట్రస్ట్ అధిపతి బద్దం రఘుపతి గారు కె వి ఎస్ రాజుగారు స్టార్ నైన్ టీవీ స్టార్స్ ఆఫ్ ఇండియా పేపర్ సీఈవో షాబుద్దీన్ సార్ గారు సాదు సార్ గజ్జల మల్లిక కొల్లోజు పద్మ శ్యామ్ రవిరాజు అరుణ విచ్చేసినటువంటి కస్టమర్లు అతిథులు ప్రేక్షకులు టీం లీడర్స్ ఈ కార్యక్రమంలో జరిపించినారు మరియు అన్నదాన కార్యక్రమం జరిగినవి విజేతలకు ట్రోఫీలు అందజేయబడినవి అతిథులకు అతిథి సత్కారాములు జరిగినవి

## మోటాకొండూర్ మండలంలోని నర్సరీలనీ పరిశీలించిన డిఆర్డీఓ కృష్ణన్

ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలంలోని కాటేపల్లి, నాంచారిపేట, ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం, మోటాకొండూర్ గ్రామలలోని నర్సరీలను గురువారం రోజు పరిశీలించిన గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి(డిఆర్డీఓ)ఎన్ కృష్ణన్ నర్సరీల పెంపకం సరిగా లేదని సిబ్బందిని మందలించారు. నర్సరీలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని అన్నారు.పలు సూచనలు చేశారు.

# తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి వికలాంగుల ఆత్మ బంధువు

-జిల్లా కాంగ్రెసు పార్టీవికలాంగుల విభాగం



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :
వికలాంగులకు ఉన్నత విద్యలో 5% రిజర్వేషన్ మరియు 5ఏండ్ల సడలింపు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యాక్ట్ నెంబర్: 49 /2016 నీ అనుసరిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం, ఈ ఉత్తర్వులు వలన ప్రభుత్వ , ప్రభుత్వ అనుబంధ ఉన్నత విద్యా సంస్థలలో 5%తగ్గకుండా సీట్లు కేటాయించాలి అని నిర్ణయం తీసుకున్న సిఎం అనుముల రేవంత్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం తరుపున ధన్యవాదాలు తెలిపారు. గత 10 ఏండ్లుగా కేసీఆర్ పాలనలో మేము ఎన్ని పోరాటాలు చేసిన,ఉద్యమాలు చేసిన ఇవ్వని ఉత్తర్వులు ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రాగానే అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వికలాంగులకి దేవుడిచ్చిన ఆత్మ బంధువు. ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగులు కేతావత్ మురళి నాయక్, భువనగిరి నర్సింగా రావు , మహ్మద్ అన్వార్, కారింగుల యాదగిరి, జలపు సిద్ధారెడ్డి, పి బాలరాజ్, బండి కృష్ణ, సిహెచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

-టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న



ప్రజా స్వేచ్ఛ-,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకి అక్రిడేషన్ కార్డ్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . యాదాద్రి జిల్లాలోని జర్నలిస్టులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం , శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న సహకరించాలని టీ జే యూ తరుపున విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ నేత, టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షుడు జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టిపర్తి శ్రీనివాస్ , షేక్ అజీజ్ , టీ జే యూ మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# పీఎస్ఆర్ పాఠశాల యూనిఫార్మ్స్ సీజ్

-నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.
-విద్యార్థి సంఘాల హెచ్చరిక






ప్రజా స్వేచ్ఛ- న్యూస్/తొర్రూర్
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పాలకేంద్రం శివారులో ఉన్నటువంటి పీఎస్ఆర్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యూనిఫార్మ్స్ అమ్ముతున్నారన్న సమాచారం తెలియడంతో అధికారులను సంప్రదించగా మండల విద్యా కార్యాలయంలో పనిచేసే సిఆర్పి మల్లేశం పాఠశాలకు చేరుకుని అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న స్కూల్ యూనిఫాం ను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు డివైఎఫ్ఐ నజీర్, సి వై ఎస్ ఎస్ నాయకులు సురేష్ బాబు, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు అరుణ్ కుమార్ ను మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల యూనిఫాంలో దందాను అరికట్టాలని, ప్రైవేట్ పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీజ్ చేసిన బట్టలను అధికారులు స్వాధీనం చేసుకోవాలని అన్నారు. పి ఎస్ ఆర్ పాఠశాల గుర్తింపు ను రద్దు చేయాలని డిమాండ్

## మాజీ సీఎంని కలిసిన జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి సురేష్



ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :
తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మర్యాద పూర్వకంగా గురువారం రోజున కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్.

## ఇక తెలంగాణ ఆర్టీసీలో డిజిటల్ పేమెంట్స్



ప్రజా స్వేచ్ఛ-/హైదరాబాద్
ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి చిల్లర భాదలు అంత ఇంత కాదు. నిత్యం సిబ్బందితో వాగ్వాదాలు జరుగుతూనే ఉంటాయి. ఇప్పుడు అలాంటి వాటికి అవకాశం లేకుండా చేస్తోంది తెలంగాణ ఆర్టీసీ. హైదరాబాద్ బండ్లగూడ డిపోలో 70బస్సుల్లో చేపట్టిన డిజిటల్ పేమెంట్స్ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అవడంతో తొలుత గ్రేటర్ పరిధిలోని 2900బస్సుల్లో, దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తుంది. దీంతో ప్రయాణికులు యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా బస్సు టికెట్లు తీసుకుని ప్రయాణం చేయవచ్చు.

## మెగా టెక్స్టైల్ పార్క్ను సందర్శించనున్న సీఎం

-ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.





ప్రజా స్వేచ్ఛ-సంగెం
పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో ఉన్న టెక్స్ టైల్ పార్కును మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును సందర్శిస్తారని, పార్క్లో ఏర్పాటైన పరిశ్రమలు, మౌలికవసతుల కల్పనపై టీఎస్ఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.శుక్రవారం రోజున సీఎం రేవంత్రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును సందర్శించనున్న నేపథ్యంలో గురువారం గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును గురువారం అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు పరిశ్రమలు, పార్క్కు కేటాయించిన భూముల వివరాలతో కూడిన మ్యాప్తో పాటు హెలిప్యాడ్ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెక్స్టైల్ పార్క్ సంఘర్షణకు శుక్రవారం వస్తున్న సందర్భంగా టీఎస్ఐఐసీ అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా

# తెలంగాణ ప్రయోజనాలే ప్రాధాన్యంగా...

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన
- నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ
- జాతీయ రహదారులు, వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారంపై దృష్టి..
- లోక్‌సభలో తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరు
- సమాఖ్య స్ఫూర్తిని చాటుతున్న ముఖ్యమంత్రి

-విశ్రాంత న్యాయ మూర్తి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి.



తరిగొప్పుల మహేందర్ తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ జడ్జి

ప్రజా స్వేచ్ఛ/హైదారాబాద్

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుంబిగించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రయోజనాల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. గడిచిన నాలుగు రోజుల్లో నలుగురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపీకైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కలుస్తున్నారు. హైదరాబాద్‌లో రక్షణ భూముల బదలాయింపు, రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, ఇళ్ల నిర్మాణం, నగరాల్లోని పెండింగ్ పనుల పూర్తి, వైద్యారోగ్య శాఖ బకాయిల మంజూరు విషయమై కేంద్ర మంత్రులతో సమావేశమై వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు.

-రాజధాని ప్రగతిపై...

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిసారించారు. ఈక్రమంలోనే హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో తొలిరోజైన సోమవారం ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రిని కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ఎలివేటెడ్ కారిడార్లకు అవసరమైన రక్షణ శాఖ భూముల బదలాయించాలని కోరారు. నాడు ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ మంత్రి పలు ప్రాంతాల్లో భూముల బదలాయింపునకు అంగీకరించడంతో నగరంలో పలు ఎలివేటెడ్ కారిడర్ల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆ కారిడార్లకు ముఖ్యమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారు. ప్రస్తుత పర్యటనలో రక్షణ శాఖ పరిధిలోని మరో 2,450ఎకరాల భూముల బదలాయింపు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ అయితే నగరంలో పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకాలు తొలగిపోతాయి. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రతి పేదవాని ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ)-పీఎంఏవై (యూ) కింద కేంద్రం ఇళ్లను మంజూరు చేస్తున్నందున, తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పీఎంఏవై (యూ) కింద గ్రాంటుగా తెలంగాణకు రావల్సిన రూ.784,88 కోట్ల బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

- మూసీ రివర్ ఫ్రంట్... మెట్రో రైలు..

హైదరాబాద్ నగరానికి ఒకనాడు జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రస్తుతం మురికి కూపంగా మారిపోయింది. మూసీ కాలుష్యంతో నగరంతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూసీ ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్‌కు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే లండన్‌లో థేమ్స్ నది రివర్ ఫ్రంట్‌ను పరిశీలించారు. మూసీని ప్రక్షాళన చేయడంతో పాటు నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానికులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దుతామని, ఇందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. నగరంలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. నగరంలో వివిధ మార్గాల్లో మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో ఆయన చర్చించారు. ఈవిషయంలో తమకు చేయూతనివ్వాలని కోరారు.

- వరంగల్.. కరీంనగర్ సమస్యలపైనా...

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

- ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రాబట్టేందుకు కృషి....

తెలంగాణలో ప్రజారోగ్య రంగంపై తమ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో రెండో రోజైన మంగళవారం కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ అయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి విజప్తి చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం వాటా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసిందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

-లోక్‌సభలో....

లోక్‌సభలో మంగళవారం జరిగిన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి గెలుపొందినా, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా లోక్‌సభలో పోరాడాలని ఎంపీలకు సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వైరుధ్యాలు వేరు, రాష్ట్ర ప్రయోజనాలు వేరు అనే గుర్తించి ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రయోజనాల సాధనకు పార్లమెంట్‌ను వేదికగా చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలకు సూచించారు.

- ఆర్ఆర్ఆర్... రహదారుల విస్తరణ... ఐకానిక్ బ్రిడ్జి....

జాతీయ రహదారుల నిర్మాణం, నూతన జాతీయ రహదారుల ప్రకటనలో తెలంగాణ రాష్ట్రం వెనుకంజలో ఉండడంతో ఆ అంశంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించినందున, దక్షిణ భాగంలోని చౌటుప్పల్ నుంచి అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగంలో భూ సేకరణ, పనుల తీరును వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ను అనుసంధానించే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని (ఎన్‌హెచ్-65) ఆరు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-కొత్తగూడెం రహదారి (ఎన్‌హెచ్-930పీ), కల్వకుర్తి నుంచి కొల్లాపూర్-కరివెన-నంద్యాల (ఎన్‌హెచ్-167కే) జాతీయ రహదారుల పనుల్లోని జాప్యం, ఐకానిక్ బ్రిడ్జి పనులు ప్రారంభంకాకపోవడంతో వాటిని వెంటనే ప్రారంభించాని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్- కల్వకుర్తి (ఎన్‌హెచ్ 765కే) రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని, హైదరాబాద్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) మార్గంలో ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారికి (ఎన్‌హెచ్-163) ఎదురవుతున్న పర్యావరణ ఆటంకాలు తొలగించాలని, సేతు బంధన్ స్కీం కింద 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న 1617 కి.మీ. పొడవైన జాతీయ రహదారుల స్థాయిని పెంచాలని ముఖ్యమంత్రి కోరారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నూతనంగా

### ఎన్నికైన టి యు డబ్ల్యు జే (ఐ జే యు) రాష్ట్ర నాయకులకు సన్మానం.



ప్రజా స్వేచ్ఛ- /హన్మకొండ ప్రతినిధి

టి యు డబ్ల్యు జే (ఐ జే యు)రాష్ట్ర నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి మదు,కార్యవర్గ సభ్యులుగా కంకణాల సంతోష్,పెండెం వేణుమాధవ్ రావులకు చోటు దక్కిన సందర్భంగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు)వరంగల్,హన్మకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రకమిటీలో మన జిల్లానుండి ప్రాతినిధ్యం దక్కటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యూనియన్ పటిష్టతకు కృషిచేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపట్ల ఎప్పటికప్పుడు స్పందించాలని, జర్నలిస్టులకు అందుబాటులో ఉండాలని అభిలషించారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పీవీ మదన్ మోహన్,గడ్డం కేశవ మూర్తి, ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి,కొండం రవీందర్ రెడ్డి,నార్లగిరి యాదగిరి,హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రాంచందర్,ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గ ప్రసాద్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య,యూనియన్ నాయకులు సాయిరామ్,కే.దుర్గ ప్రసాద్,అల్లం రాజేశ్ వర్మ, పొడిచెట్టి విష్ణువర్ధన్,నయీంపాషా,మంచాల రాజు,కందుకూరి సంజీవ్, వలిశెట్టి సుధాకర్,సీనియర్ జర్నలిస్టులు ఉస్మాన్,రంగరాజు దామోదర్, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి జన్మదిన వేడుకలు



ప్రజా స్వేచ్ఛ- /హన్మకొండ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య జన్మదిన వేడుకలను గురువారం ప్రెస్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ లో జరిగిన జన్మదిన వేడుకలలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై సదయ్యకు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్,వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు రామచందర్,మట్ట దుర్గాప్రసాద్ ,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి ,ఐ జే యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు,ఈ సి మెంబర్లు కంకణాల సంతోష్ ,వేణుమాధవ్ ,నేతలు రవి ,సాయిరాం ,దుర్గ ప్రసాద్, విష్ణువర్ధన్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 నేతలు బిఆర్ లెనిన్, మస్కాపురి సుధాకర్, అనిల్, బుడిగ శీను, అమర్,టీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, సీనియర్ జర్నలిస్టులు కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుమ్మర కుటుంబ సభ్యులకు శుభోదయం





తరిగొప్పుల మహేందర్ తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ జడ్జి

మనం ఎక్కడైతే అంతా ఐపోయింది ఏం లేదు అని నిరాశ చెందుతామో,,
అక్కడే మొదలవుతుంది,
ఎలా మొదలవుతుంది అంటే నిన్ను పడగొట్టినవారు కళ్ళు చేదరెలా నిలబడతావు,,
స్థానం అదే,,
నీవు పతనం ఐపోయావు అని చూసినా వాళ్లకి,,
నీ ఎదుగుదల అసలు ఊహకే రాదు,,
అలసిపోయి ఆగిపోకు,,
ప్రాణం ఉన్నంతవరకు పోరాడు,,
ఎవరితోనూ పోరాడకు నీతో నీవు పోరాడు,,
నిన్ను నీవు గెలుచుకుని నిలబడినప్పుడే,
ప్రపంచాన్ని జయించగలవు....

# అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ప్రజా స్వేచ్ఛ-వనపర్తి

అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ మీద ఇంజనీరింగ్, విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 329 పాఠశాలలను ఎంపిక చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పనులు ప్రారంభించి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటికి మండలానికి మూడు చొప్పున ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మరికొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని, ఏ పాటశాల ఏ తేదీన పూర్తి చేసి ఇస్తారో లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని కార్యనిర్వహక ఇంజనీర్లను ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటిని మండల విద్యా అధికారులు పరిశీలించి ప్రధానోపాధ్యాయునీ తో కలిసి పని సంతృప్తికరంగా పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిదిగా ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటికి అన్ని డాక్యుమెంట్ల తో ఎంబి లు సమర్పించాలని సూచించారు. పనులు ప్రారంభం చెయకముందు, పని పూర్తి అయ్యాక ఉన్న ఫోటోలు విధిగా జత చేయాలని తెలియజేశారు. ఏకరూప దుస్తుల పై సమీక్షిస్తూ విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు ఇచ్చేయాలని, పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య ఇప్పటి వరకు ఏకరూప దుస్తులు ఇచ్చినవి, ఇవ్వకుండా మిగిలి ఉన్న దుస్తుల వివరాలు ఇవ్వాల్సిందిగా జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.అదనపు కలెక్టర్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, రోడ్ల భవనాల శాఖ ఇంజనీర్ దేశ్యా నాయక్, పిడి డి ఆర్ డి ఏ, ఉమాదేవి, విద్యాశాఖ నుంచి అధికారులు, డి ఇ లు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.సీయూ వైస్ చాన్సలర్ ని తొలగించాలి

-నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా?
-నిరసన తెలిపితే యూనివర్సిటీ నుంచి వెలివేస్తారా?
-మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్సిటీ యాజమాన్యం.
-ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు



ప్రజా స్వేచ్ఛ- న్యూస్/ మహబూబాబాద్
బిజేపి కార్యకర్తలగా వ్యవహరిస్తున్న హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ విసి ని తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీసి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు..మధు మాట్లాడుతూ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసనతెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు మాజీ విద్యార్థి సంఘం నాయకులను , ఎస్ ఎఫ్ ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం సిగ్గు చేటని అన్నారు. లిఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా, విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది అన్నారు.సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు అని తెలిపారు.. ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్ధకంలో పడనున్నాయని అన్నారు.. ఇదే విశ్వవిద్యాలయం లో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలుసు అన్నారు.. యూనివర్శిటీ లో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీ లో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని , అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి అన్నారు... ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి, గుండ్ల రాకేష్,రాజేష్,మహేష్,నవీన్ పాల్గొన్నారు



ప్రజా స్వేచ్ఛ- /ఖమ్మం టౌన్
ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఐఏఎస్ ని నేడు మర్యాదపూర్వకంగా కలిసిన లిఖమ్మం యన్ఎస్యూఐ నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ వర్ధన్బి

# విత్తనాలకు,ఎరువులకు లోటు లేకుండా చూడండి

-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రజా స్వేచ్ఛ
జిల్లాలో రైతులు సేద్యం చేసేనాటికి విత్తనాలకు, ఎరువులకు లోటు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.వర్షాలు ప్రారంభమై రైతులు సేద్యం చేసే సమయం ఆసన్నమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు కానీ ఎరువులు కానీ కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి జిల్లాలో సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువులు, విత్తనాల నిలువల గణాంకాలు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ ఏ.డి లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను మహిళా శక్తి దిశగా ఆదర్శవంతంగా నిలపాలి.

-కొత్తగా వివిధ రంగాల తయారీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా



ప్రజా స్వేచ్ఛ/జనగామ బ్యూరో
జిల్లాను మహిళా శక్తి దిశగా ఆదర్శవంతంగా నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్అన్నారు.గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని మండలాల ,సీసీలు, ఎపిఎంలు, వీఓలకు మహిళా శక్తి పథకంపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని మరింత ఎక్కువగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం (12) మండలాల వారీగా (466) మంది వీఓలు, (11,201) స్వయం సహాయక సంఘాలు, (1,25,716) మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని వివరించారు. జిల్లాలో ఈ సంఘాల ద్వారా మహిళలకు లక్ష్యానికి మించి ఉపాధిని కల్పించాలని సూచించారు. ఇప్పటివరకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పనలో అభివృద్ధి సాధించిన సీసీలు, వీఓలను కలెక్టర్ అభినందించారు.
ప్రధానంగా ఏ లబ్ధిదారులైనా మహిళా సంఘంలో తప్పనిసరిగా సభ్యులుగా ఉండాలన్నారు. ఏ పథకంలో అయినా సరే బ్యాంక్ లింకేజ్ ద్వారానే రుణాలు మంజూరు అవుతాయన్నారు. మైక్రో ఎంటర్ప్రైస్ యూనిట్ల ఏర్పాటు కింద ప్రతి ఒక్క వీఓ లక్ష్యాల వారీగా 25 మందిని గుర్తించి, మూడు రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అలాగే స్వయం సహాయక సంఘాల అకౌంటింగ్ యాప్ లోనూ సంబంధిత పూర్తివివరాలను నమోదు చేయాలని సూచించారు. దీనికి రూ. 2 లక్షల వరకు రుణం అందించనున్నట్లు తెలిపారు. పెరటికోళ్ళ పెంపకానికి రూ. 3 లక్షల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి, పశు పోషణ, సంరక్షణ కింద 50,000 వరకు రుణం ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే మీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు ఇంటర్మీడియెట్ పాస్ అయ్యి ఉండాలని, 18 సంవత్సరాల వయసు నిండి ఉండాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ కింద బ్యాంకులో 35 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహిళా శక్తి పథకం కింద సంగం లో లేని (1800) మంది మహిళలను లక్ష్యాల వారీగా స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని తెలిపారు. అదే విధంగా ఇప్పటివరకు జిల్లాలో లేని వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కొత్తగా వెదురు తయారి యూనిట్, బ్యాండ్ సెట్, డిటర్జెంట్ పౌడర్ %ౘ% సోప్ తయారీ యూనిట్, రెడీమేడ్ గార్మెంట్స్, డిజిటల్ నెట్వర్క్, డయాగ్నొస్టిక్ ల్యాబ్, ట్యూషన్ సెంటర్, బ్యూటీ పార్లర్, జ్యూట్ బ్యాగ్స్ యూనిట్, పే %ౘ% యూజ్ టాయిలెట్స్, లాండ్రీ షాపులు, స్టీల్ దుకాణాలు, ఐస్ క్రీమ్ పార్లర్, తేనె సేకరణ యూనిట్, తదితర వాటి ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కొత్తగా వివిధ రంగాల తయారీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.
స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని వీఓలకు సూచించారు. అలాగే మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారీగా ప్రతి రోజూ సంబంధిత వివరాలను నమోదు చేయాలని, నివేదికను కూడా సమర్పించాలని ఏపీఎం, డీపీఎం, సీసీలను ఆదేశించారు. అందరూ సమన్వయంతో పని చేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అంతకుముందు మహిళా శక్తి పథకంపై సీసీలు, వీఓలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ మొగులప్ప, డీవీహెచ్ఓ ఎస్ఎల్ మనోహర్, ఏపీడీ శ్రీనివాస రావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలు, డీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ సమీక్షా సమావేశం



నిజాంపేట్ ప్రజా స్వేచ్ఛ
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ రామకృష్ణారావుతో కలిసి మేయర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు పెండింగ్ మరియు అభివృద్ధి పనులపై,అదే విధంగా వర్షా కాలం దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు వంటి కీలక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ అటెండర్లకు యూనిఫామ్స్ ను మేయర్,కమిషనర్ చేతుల మీదుగా అధికారులతో కలిసి వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా పరిధిలోని 3టౌన్ పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్ఫర్



ప్రజా స్వేచ్ఛ-చేర్యాల
గత 5సంవత్సరాల నుంచి చేర్యాల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి నేడు సిద్దిపేట జిల్లా పరిధిలోని 3టౌన్ పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్ఫర్ పై వెళ్తున్నాను అలాగే 5 సంవత్సరాల నుండి నాకు సహకరించిన పోలీస్ సిబ్బంది మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, మిత్రులకు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను?? ప్రాంత బిడ్డగా చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి ప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రజలకు మరొక్కసారి అభివందనం చేస్తున్నాను ?? మిరు నాపై చూపించిన ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఇలానే ఉండి మరింత ప్రోత్సహింస్తారని ఆశిస్తూ.. సదా మి సేవలో మి వెంకట్ పోలీస్ కానిస్టేబుల్

# ఇకనైనా బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి



ప్రజా స్వేచ్ఛ -కరీంనగర్
బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కేపి నరసింహులు గారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ వారు 55 సంవత్సరాలు పరిపాలించిన సమయంలో వాళ్లు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఓబీసీ లు అభివృద్ధి చెందకుండా పరిపాలన చేస్తూ వచ్చినారనీ నరసింహులు గారు అన్నారు బిజెపి పార్టీ ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు గడిచినప్పటికీ 17 సంవత్సరాలుగా అధికారంలో ఉంటూ వస్తున్నప్పటికీ ఓబీసీలకు బిజెపి ప్రభుత్వం కూడా అణచివేత ధోరణితోనే వ్యవహరిస్తూ వస్తున్నాయనీ దేశంలో బిసి సమాజం చైతన్యానికి సంఘాలు తీవ్రంగా కృషి చేస్తున్నందున ఇప్పుడు ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఓబీసీలలో చైతన్యం వెల్లివిరిసినాదనీ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఓబీసీ కుల జన గణన చేస్తామంటూ పదేపదే ప్రకటించినందు వలన చైతన్యవంతులైన జనం కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపినారనీ బిజెపి పార్టీకి సుమారు 60 స్థానాల్లో వ్యతిరేక ఫలితాలు వచ్చినాయనీ కాబట్టి భవిష్యత్తులో జరగనున్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపికి అనుకూలమైన వాతావరణం ఏర్పడాలంటే మొన్న ఈ నెల 24వ తేదీన ప్రారంభమయిన పార్లమెంటు సమావేశాలలో చట్టసభల్లో ఓ బీసీలకు పార్లమెంటులో రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కోరుతున్నామని నరసింహులు గారు అన్నారు అలాగే బీసీ మహిళా బిల్లును వెంటనే అమలు చేయడానికి పూనుకోవాలని ఆ 33 శాతం మహిళ బిల్లులో అందులో బీసీ మహిళలకు 50% రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా ప్రయత్నాలు జరగాలని ఆ ఆ మహిళా బిల్లును సవరించి బీసీ మహిళలకు అవకాశం కలిగించే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య గారు కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మంచిర్యాల జిల్లా బీసీ కేయూపీఎస్ కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు కానిగంటి లక్ష్మణ్ వర్మ గారు ఉపాధ్యక్షుడు గూడ అశోక్ గారు దండే వేణి శ్రీధర్ గారు విశ్వకర్మ సంఘం నాయకులు దోనోజు శ్రీనివాస్ గారు రాంచందర్ గారు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బొజ్జతారకం జయంతి వేడుకలు

మంచిర్యాల,ప్రజా స్వేచ్ఛ

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( బొజ్జతారకం) పార్టీ స్థాపిత నేత మాజీ హైకోర్టు సుప్రీంకోర్టు లా న్యాయవాది 85వ జయంతి ఉత్సవాలను, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి పార్లమెంటు ఇన్చార్జి పార్నంది రమేష్ చంద్ర మంచిర్యాలలోని స్థానిక బీసీ భవన్ లో పార్టీ తరపున ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జున్ను సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్నంది రమేష్ చంద్ర మాట్లాడుతూ...బొజ్జతారకం గురించి తెలియపరుస్తూ మానవతావాది సంఘసంస్కర్త పౌర హక్కుల ఉద్యమంలో ఆయన ఎంతో క్రియాశీలకంగా పని చేశారని, చుండూరు కారంచేడు సంఘటనల ఉద్యమాలను నడిపించారు. దళితుల ఊచకోత సంఘటనను, సుప్రీంకోర్టు దాకా తీసుకువెళ్లిన ఉద్యమకారుడు, ప్రజల నేత, సుప్రీంకోర్టు హైకోర్టుల న్యాయవాది. పౌర హక్కుల నేత అంబేద్కర్ వాది..





ఆయన చేసిన ఉద్యమాలు అసాధారణం దళితుల, పై అత్యాచారాలు, ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు అడవి బిడ్డల విధులు, తెలియజేస్తూ నిరంతరం పోరాడిన శ్రామికుడని కొనియాడారు. అలాగే రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం, త్వరలో జరగబోయే. భూమిని పంచు, బడ్జెట్ పెంచు, ఉపాధి ఉద్యోగాలు కల్పించు, అనే అంశాల పైన, రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని, అంబేద్కర్ అభిమానులు, పార్టీ నాయకులను కార్యకర్తలను ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం రండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీనేతలు, దూగుట రాజకుమారు,చరణ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా పట్టివేత



ఆసిఫాబాద్,ప్రజా స్వేచ్ఛ

కాగజ్ నగర్ పట్నం దుర్గా నగర్ కాలనీ లోని సంజయ్ కిరణ గోడం మీద కాగజ్ నగర్ టౌన్ సిఐ కి అందిన సమాచారం మేరకు సిబ్బంది సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు ఎస్.ఐ. మహేందర్ కలిసి తనిఖీ చేయగా 2,60,000/- ( రెండు లక్షలా అరవై వేల రూపాయల) విలువైన గుట్కా లభించడంతో స్వాధీన పర్చుకుని సంజయ్ అసవ్వ పై కేసు నమోదు చేసినట్లు కాగజ్ నగర్ టౌన్ సిఐ శంకరయ్య తెలిపారు.

# అక్రమంగా నిల్వ చేసిన నిషేధిత గుట్కా స్వాధీనం



ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ

చింతలమానెపల్లి మండలంలోని రవీంద్రనగర్ గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన గుట్కాను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. చింతలమానేపల్లి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామంలో గుట్కా నిల్వలు ఉన్నాయనే ముందస్తు సమాచారం మేరకు ఇళ్లలో సోదాలు చేశామన్నారు. పి.కే బాల ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రూ.4,210 విలువైన గుట్కా లభించడంతో స్వాధీన పర్చుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వాంకిడి మండలంలో గుట్కా స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు




ఆసిఫాబాద్,ప్రజా స్వేచ్ఛ

వాంకిడి మండల కేంద్రంలోని నూర్ కిరాణ గోదాంలో బుధవారం రాత్రి గుట్కా పట్టుకున్నట్లు వాంకిడి ఎస్.ఐ సాగర్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు తనిఖీ చేయగా రూ. 12, 573 విలువైన గుట్కా లభ్యమైనట్లు చెప్పారు. తెలంగాణలో గుట్కా నిషేధించబడిందని, అక్రమ నిలువలు ఉంచినా లేదా అమ్మినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

# అక్రిడేషన్ లేకుండా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుతో పనిలేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని గురువారం డీజేఎఫ్ జర్నలిస్టు సంఘాలు కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించాయి. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నార

# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి



మల్కాజిగిరి,ప్రజా స్వేచ్ఛ

కాచిగూడ కు చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, మరియు అఖిలబారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు.గత ఆరు రోజుల క్రితం కాచిగూడలో నివసిస్తున్న నిరుపేద రజక వృత్తి దారుల కుటుంబానికి చెందిన మైనర్ బాలిక తండ్రి మరణించి తల్లి మాత్రమే ఇండ్లల్లోపనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు కాచిగూడ ప్రాంతంలో నివాస ఉన్నారు. 14 ఏళ్ల మైనర్ బాలిక ను కొంతమంది గంజాయి బ్యాచ్ మాయ మాటలు చెప్పి నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నగర్ ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈగ్యాంగు లో ఉన్న వ్యక్తులు కొంతమంది ఇటీవల గంజాయికి అలవాటు పడ్డ వ్యక్తులుగా తెలిసింది. మైనర్ బాలిక ను అత్యాచార చేసిన ఈ దుండగులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళఆశయ్య, రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, హైదరాబాద్ గ్రేటర్ సెంట్రల్ సిటీ ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం వినోద, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి , జ్యోతి ఉపేందర్, జిల్లా అధ్యక్షులు సుభద్రమ్మ,గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ వెంకట్ స్వామి,మరియాల గోపాల్,జిల్లా కమిటీ సభ్యులు రమేష్,వెంకన్న, శంకరయ్య,కుమారస్వామి,లక్ష్మి, రాజు,ఐద్వా జిల్లా నాయకులు మంగ, సపియ సుల్తానా,నాగమణి, రాజలక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

# రైతులపై కేసులు పెట్టించడం సరికాదు



ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ

సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు రైతులపై కేసులు పెట్టించడం సరికాదు అని ఇప్పుడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కాగజ్ నగర్ డీఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అందవెల్లి బ్రిడ్జ్ వద్ద పనులు జరుగుతుండగా వెళ్లి దీక్ష చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వంద రోజుల్లో నియోజకవర్గానికి రూ. 100 కోట్ల రూపాయలు తెచ్చానని ఆయన చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# 760 కె.జి.ల బెల్లమును, 70 కె.జి.ల పటికను స్వాదీనం

**-ఒకరిని పట్టుకున్న కాగజ్ నగర్ ఎక్సైజ్ అధికారులు**



ఆసిఫాబాద్,ప్రజా స్వేచ్ఛ

జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అదికారి బి.జ్యోతి కిరణ్ గారి అదేశాల మేరకు కాగజ్ నగర్ ఎక్సైజ్ అధికారులు చింతలమానేపల్లి మండలలోని లంబడిహెట్టి గ్రామములోని నాటుసారాయి తయారీదారులకు బెల్లము రవాణా చేస్తున్న TATA Ace వాహనమును, 760 కె.జి.ల బెల్లమును, 70 కె.జి.ల పటికను స్వాదీన పరుచుకొని లంబడిహెట్టి గ్రామానికి చెందిన జర్పుల శ్యామ్‌లాల్ పై కేసు నమోదు చేసినట్టు కాగజ్ నగర్ ఎక్సైజ్ సీ. ఐ రవి తెలిపారు.

# మాక్ష్ ఫౌండేషన్ వారి గ్లోబల్ నంది అవార్డు అందుకున్న కంబాల శివలీల



గుర్రంపోడు,ప్రజా స్వేచ్ఛ

నల్లగొండ జిల్లా కనగల్లు మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఆర్.ఎం.పీ వైద్యురాలు కంబాల శివలీల ఫౌండేషన్ చైర్మన్ కంబాల శివలీల గురువారం హైదరాబాదు రవీంద్రభారతిలో హైదరాబాదు మాక్ష్ ఫౌండేషన్ వారి గ్లోబల్ నంది ఇన్స్పైర్ అవార్డును సిరికొండ మధుసూదనాచారి ,డా:రియాజ్, హర్షిత,కార్తీక్, తేజ,మాక్ష్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరుపల్లి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ.. తాను గత నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న అన్నదానం,నిత్యవసర సరుకుల పంపిణీ,పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నుల పంపిణీ, మజ్జిగ పంపిణీ,దుప్పట్ల పంపిణీ,అత్యవసర మందుల పంపిణీ మొదలైన సామాజిక సేవలను గుర్తించి గ్లోబల్ నంది ఇన్స్పైర్ అవార్డును అందజేసిన మాక్ష్ ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇక మీదట తనకు మరింత సామాజిక సేవ బాధ్యత పెరిగిందని తెలియజేశారు.

# గోడపత్రిక ద్వారా లోక్ అదాలత్ పట్ల అవగాహన




వనస్థలిపురం, ప్రజా స్వేచ్ఛ

సుప్రీంకోర్టు ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూలై 29 నుంచి ఆగస్టు 3 వరకు నిర్వహించనుంది. లోక్ అదాలత్ లో భాగంగా పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు. సత్వర న్యాయం పొందవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవచ్చు. లోక్ అదాలత్ కు సంబంధించిన గోడపత్రికను దిల్ సు ఖ్ నగర్, చైతన్యపురి, హయత్ నగర్ బస్టాపుల్లో రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాలతో పార లీగల్ వాలంటరీలు రజనీ దేవి, అరుణశ్రీ, శ్రీలత ప్రదర్శిస్తున్నారు. పోస్టర్లతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# బిజినెస్


## యూజర్ల కోసం జియో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్లు.. 20 శాతం చార్జీలు పెంపు..!



దేశంలోనే అతిపెద్ద టెలికం ప్రొవైడర్ 'రిలయన్స్ జియో'.. కొత్తగా అన్ లిమిటెడ్ ప్లాన్లు ప్రకటించింది. తాజాగా ప్రకటించిన కొత్త టారిఫ్ ప్లాన్లు జూలై మూడో తేదీ నుంచి అమల్లోకి వస్తాయని భావిస్తున్నారు. కొత్త టారిఫ్ ప్లాన్లలో నెలకు రూ. 189లతో కూడిన ప్లాన్ పై 2జీబీ డేటా, రోజువారీగా 2.5 జీబీ డేటా కోసం రూ. 3,599తో వార్షిక టారిఫ్ ప్రకటించింది. ఇక ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రీ-పెయిడ్ ప్లాన్లపై సరాసరి 20 శాతం ధరలు పెంచేసింది. రెండున్నరేండ్ల తర్వాత రిలయన్స్ జియో టారిఫ్ ధరలు పెంచడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకూ రూ. 155లతో ఉన్న బేస్ ప్లాన్ కోసం రూ. 189 పే చేయాలి. ఈ ప్లాన్ మీద 22 శాతం చార్జీలు పెంచేసింది. జియో కొత్తగా 19 ప్లాన్లు ప్రకటిస్తే వాటిలో 17 ప్రీపెయిడ్ ప్లాన్లు కాగా, రెండు పోస్ట్ పెయిడ్ ప్లాన్లు. 28 రోజుల ప్రీపెయిడ్ ప్లాన్ రూ. 155 నుంచి రూ. 189కి పెంచేసింది. రూ. 209 తో కూడిన ప్లాన్ రూ. 249లకు పెరిగింది. అన్ లిమిటెడ్ 5జీ డేటా పొందాలంటే రూ. 239 నుంచి రూ. 299 చెల్లించాల్సిందే. ఈ ప్రీపెయిడ్ ప్లాన్ గడువు కేవలం 28 రోజులు మాత్రమే. వీటితోపాటు కొత్తగా రిలయన్స్ జియో పలు సర్వీసులు ప్రారంభించింది. జియో సేఫ్, జియో ట్రాన్స్ లేట్. క్వాంటం సెక్యూర్ కమ్యూనికేసన్ ఆప్ పర్ కాలింగ్, మెసేజింగ్, ఫైల్ ట్రాన్స్ ఫర్ తదితరాల కోసం రూ. 199 చెల్లించాలి. జియో ట్రాన్స్ లేట్ అంటే బహుళ భాషా కమ్యూనికేషన్ యాప్. వాయిస్ కాల్, వాయిస్ మెసేజ్, టెక్ట్స్, ఇమేజ్ ట్రాన్స్ లేషన్ కోసం నెలకు రూ. 99 పే చేయాల్సి ఉంటుంది.

## వాట్సాప్ యూజర్లకు అలెర్ట్.. ఇక ఈ మోడల్స్‌లో యాప్ పని చేయదు

ప్రపంచవ్యాప్తంగా అత్యధికం వినియోగిస్తున్న యాప్‌లలో వాట్సాప్ ఒకటి. మోటా యాజమాన్యంలోని కంపెనీ ఎప్పటికప్పుడు అప్‌డేట్స్‌ను తీసుకువస్తున్నది. అదే సమయంలో యూజర్ల సెక్యూరిటీకి పెద్దపీట వేస్తుంది. అయితే, కొత్త వెర్షన్ డెవలప్ చేస్తుండడంతో పాత వర్షన్లకు అనుకూలంగా లేని మొబైల్స్‌కు వాట్సాప్ సేవలను నిలిపివేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పెద్ద ఎత్తున మొబైల్స్‌కు సర్వీసులను బంద్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో 35 మోడల్స్‌కు సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కెనాల్‌టెక్ విడుదల చేసింది. ఈ జాబితాలో ఆపిల్, శామ్‌సంగ్‌తో పాటు పలు కంపెనీలకు చెందిన మోడల్స్ ఉన్నాయి. త్వరలోనే ఆయా మోడల్స్‌లో వాట్సాప్ పని చేయదని.. ఆయా యూజర్లు కొత్త ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు అప్‌డేటెడ్ మొబైల్స్‌కు మారాలని సూచించింది. అయితే, ఎప్పటి నుంచి ఈ సర్వీసులు నిలిచిపోతాయన్నది మాత్రం వెల్లడించలేదు. ఇందుకు సందేశాలను పంపనున్నట్లు సమాచారం. ఆ




తర్వాత నుంచి సేవలను నిలిచిపోతాయని తెలిపింది.

**వాట్సాప్ పని చేయని మోడల్స్ ఇవే..**

యాపిల్ : ఐఫోన్-5, ఐఫోన్-6, ఐఫోన్-6ఎస్, ఐఫోన్-6 ఎస్ ప్లస్, ఐఫోన్-ఎస్ఈ మోడల్స్ ఉన్నాయి. శాంసంగ్ : గెలాక్సీ ఏస్ ప్లస్, గెలాక్సీ కోర్, గెలాక్సీ ఎక్స్‌ప్రెస్ 2, గెలాక్సీ గ్రాండ్, గెలాక్సీ నోట్ 3, గెలాక్సీ-ఎస్3 మినీ, గెలాక్సీ-ఎస్4 యాక్టివ్, గెలాక్సీ ఎస్4 మినీ, గెలాక్సీ ఎస్4 జూమ్ మోడల్స్‌లో వాట్సాప్ పని చేయదు.

**మెటోరోలా :** ఈ కంపెనీ నుంచి మోటో జీ, మోటో ఎక్స్ మోడల్స్‌కు సర్వీసులు నిలిపివేయబోతున్నది.

**హువావే :** ఎసెండ్ పీ6ఎస్, ఎసెండ్ జీ525, హువావే సీ199, హువావే జీఎక్స్1 ఎస్, హువావే వై625 మోడల్స్‌లో వాట్సాప్ పని చేయదు.

**లెనోవా :** లెనోవా 46600, లెనోవా ఏ858టీ, లెనోవా పీ70, లెనోవా ఎస్890లో వాట్సాప్ నిలిచిపోనున్నది.

**సోనీ:** ఎక్స్‌పీరియా జెడ్1, ఎక్స్‌పీరియా ఈ3 మోడల్స్ ఉన్నాయి.

**ఎల్‌జీ :** ఆప్టిమస్ 4ఎక్స్ హెచ్‌డీ, ఆప్టిమస్ జీ, ఆప్టిమస్ జీ ప్రో, ఆప్టిమస్ ఎల్7 మోడల్స్‌లో పని చేయదు.

## రెమిటెన్స్‌లో భారత్ దూకుడు.. దేశంలోకి లోకి 107 బిలియన్ డాలర్లు

**2023-24లో 107 బిలియన్ డాలర్లు..**

Remittance న్యూఢిల్లీ, జూన్ 26: రెమిటెన్స్‌లు ఆకట్టుకోవడంలో భారత్ దూసుకుపోతున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలోనూ భారత్‌లోకి 107 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌లు వచ్చాయి. వరుసగా 100 బిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమించడం ఇది రెండోసారి. విదేశాల్లో విధులు నిర్వహిస్తున్నవారు తమ సంపదను తమ కుటుంబీలకు పంపడాన్ని రెమిటెన్స్‌గా వ్యవహరిస్తారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు కలుపుకొని వచ్చిన 54 బిలియన్ డాలర్ల కంటే



రెమిటెన్స్‌లు రెండు రెట్లు అధికం. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో 119 మిలియన్ డాలర్లు వచ్చాయి. భారత్‌కు వచ్చిన రెమిటెన్స్‌లో 23 శాతంతో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానాల్లో గల్ఫ్ దేశాలు ఉన్నాయి

## ఇంగ్లాండ్‌కు ఇచ్చిపడేసిన ఇండియా.. ఫైనల్స్‌కు రో'హిట్' సేన

టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా ఫైనల్స్ చేరింది. గురువారం జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఈ ఫీట్ సాధించింది. గత టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్ చేతిలో ఓడిన టీమిండియా ఈసారి మాత్రం బదులు తీర్చుకుంది. బ్యాటుతో, బంతితో రాణించి 68 పరుగుల తేడాతో ఆ జట్టును చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసి 171/7 పరుగులు చేసిన భారత్.. అనంతరం ఇంగ్లాండ్‌ను 103 పరుగులకే కుప్పకూల్చింది. 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. ధాటిగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. తొలి మూడు ఓవర్లలో 26/0తో నిలిచి గత ప్రపంచకప్ నాటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేసింది. అయితే ఈ దశలో భారత బౌలర్లు సంచలన ప్రదర్శన చేశారు. తన స్పెల్‌లో తొలి బంతికే ప్రమాదకర జాస్ బట్లర్ (23)ను ఔట్ చేసిన అక్షర్ పటేల్ టీమిండియా బ్రేక్ త్రూ అందించాడు. ఆ తర్వాత జస్‌ప్రీత్ బుమ్రా వేసిన అధ్భుతమైన బంతికి ఫిలిప్ సాల్ట్ ఫ్యూజులు.. వికెట్లపై బెయిల్స్ ఎగిరిపోయాయి. అదే జోష్‌లో మొయిన్ అలీ (8), జానీ బెయిర్ స్టో (0)ను ఔట్ చేసిన అక్షర్ ప్రత్యర్థి




బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. ఆ తర్వాత ఎంట్రీ ఇచ్చిన కుల్‌దీప్ యాదవ్.. మిగతా బ్యాటర్ల పని పట్టాడు. దీంతో హ్యారీ బ్రూక్ (25), సామ్ కర్రన్ (2), లివింగ్ స్టోన్ (11) సైతం పెవిలియన్ చేరిపోయారు. దీంతో టీమిండియా విజయం ఖరారైంది. చివరకు 16.4 ఓవర్లలో ఇంగ్లాండ్ ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 3, అక్షర్ పటేల్ 3, జస్‌ప్రీత్ బుమ్రా 2 వికెట్లు తీశారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 171/7 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ 39 బంతుల్లో 57 రన్స్‌తో జట్టు మెరుగైన స్కోరు సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో 47 రన్స్, చివర్లో రవీంద్ర జడేజా (9 బంతుల్లో 17), అక్షర్ పటేల్ (6 బంతుల్లో 10 రన్స్) బ్యాటు ఝుళిపించారు. ఈ మ్యాచ్ ఫలితంతో టీమిండియా ఫైనల్ చేరింది. తొలి సెమీఫైనల్‌లో అఫ్ఘానిస్థాన్‌ను ఓడించిన దక్షిణాఫ్రికాతో భారత్.. టైటిల్ కోసం తలపడనుంది. ఈ మ్యాచ్ శనివారం రాత్రి 8 గంటలకు జరగనుంది.

## సరైన సమయాల్లో కీలక వికెట్లు పడగొట్టాం

**-దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్**

టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరింది. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ప్రత్యర్థి అఫ్గానిస్థాన్‌ను చిత్తుచిత్తుగా ఓడించింది. 57 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం ఒకే ఒక్క వికెట్ కోల్పోయి ఛేదించింది. మ్యాచ్ అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్ మాట్లాడుతూ.. టీ20 ప్రపంచకప్ సిరీస్‌లో తొలిసారిగా ఫైల్‌కు చేరడం చాలా ఆనందంగా ఉందన్నాడు. తాను కీలక ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. ఈ గెలుపు కేవలం తనొక్కడి వల్లే సాధ్యం కాలేదని ఇదంతా జట్టు విజయమేనని చెప్పుకొచ్చాడు. ' తెలివైన






బౌలింగ్ చేసి.. సరైన సమయాల్లో కీలక వికెట్లు పడగొట్టాం. పిచ్ చాలా కఠినంగా ఉంది. బ్యాటింగ్ చేయడం సవాల్‌గా మారింది. మాకు కొంత అదృష్టం కూడా కలిసొచ్చింది. వెంటవెంటనే వికెట్లు తీయడం మమ్మల్ని సులువుగా విజయతీరాలకు చేర్చింది. కప్‌ను సొంతం చేసుకోవాలంటే ఇంకో మెట్టు ఎక్కాల్సిఉంది. ఇలాంటి సందర్భం ఇప్పటివరకు మాకు రాలేదు. అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటాం. ౖ÷నైల్ మ్యాచ్ కోసం భయపడటం లేదు. ఈ విజయమే మాకు ఎంతో గొప్ప. జట్టులో ప్రపంచస్థాయి ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. విజయం సాధించాలంటే అందరి సమష్టి కృషి అవసరం.ౖ÷నైల్ మ్యాచ్‌లో అలాంటి ప్రదర్శన చేస్తాం' అని మార్‌క్రమ్ చెప్పుకొచ్చాడు.

# స్పోర్ట్స్

## సెమీఫైనల్లోఓ ఇలాంటి పిచ్‌తోనా

**-అఫ్ఘాన్ కోచ్ జొనాథన్ ట్రాట్ తీవ్ర అసహనం**



ట్రినిడాడ్,

టీ20 ప్రపంచకప్ సిరీస్‌లో అసాధారణ పోరాటం చేసి, అందరి దృష్టినీ ఆకర్షించిన అఫ్గానిస్థాన్ జట్టు సెమీ ఫైల్‌లో చేతులెత్తేసింది. 9 వికెట్ల భారీ తేడాతో ప్రత్యర్థి దక్షిణాఫ్రికా చేతిలో పరాజయం పాలైంది. కేవలం 56 పరుగులకే ఆలౌటైంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఇదే అత్యల్ప స్కోరు. టీ20 ప్రపంచకప్ 2024లో అఫ్గాన్ ప్రయాణం ముగిసిన నేపథ్యంలో ఆ జట్టు కోచ్.. జొనాథన్ ట్రాట్ స్పందించారు. పిచ్ ఎంపికపై తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. సెమీఫైనల్ లాంటి కీలక మ్యాచ్‌కు ఇలాంటి వేదికను ఎంచుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. విజయం మాకు అందని ద్రాక్షగా మిగిలిపోయిందన్న ఉద్దేశంతో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. సెమ్గీ÷నైల్ లాంటి మ్యాచ్‌కు ఈ వేదిక సరికాదు. సింపుల్‌గా చెప్పాలంటే.. ఇరుజట్ల మధ్య పోటీ న్యాయమైన పోరాటం జరగాలి. స్పిన్నర్లకు, సీమర్లకు అనుకూలంగా లేకుండా.. పిచ్ ఎ÷-లాట్‌గా ఉండాలని నేను అనను. బంతిని ఆడేందుకు బ్యాటర్ ఎంత కష్టపడ్డాడో ఈ మ్యాచ్ చూసిన ప్రతిఒక్కరికీ అర్థమవుతుంది. టీ 20 మ్యాచ్‌లంటేనే అటాక్ చేయడం, పరుగులు రాబట్టడం, వికెట్లు తీయడం అంతే తప్ప.. వికెట్లు కాపాడుకోవడానికి బ్యాటర్లు ప్రయత్నించడం కాదు. ఇరు జట్లకూ పిచ్ ఇబ్బందికరంగానే ఉంది. అయితే, తొలుత బ్యాటింగ్ చేసిన అఎ÷-గాన్ టీమ్ తక్కువ స్కోరు చేయడంతో విజయం దక్షిణాఫ్రికా వశమైంది. అంతే తప్ప ఈ మ్యాచ్‌లో అసలైన పోరు జరగలేదు' అని ట్రాట్ వ్యాఖ్యానించారు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492